స్కెచ్

# పర్యవసానం

"శ్రీవిరించి"

పర్యవసానం యిట్లా వుంటుందనుకుంటే, నేనా పని అసలు చెయ్యకుండానే వుండేవాడిని. ఏమంటే ఆదర్శాలకోసమనీ, అభిప్రాయాలకోసమనీ తహతహ లాడటమేగాని, మరొకడిని ఏడిపిద్దామన్న ధ్యాస నాకెప్పుడూ లేదు.

రామ్మూర్తీ నేనూ స్నేహితులం కాకపోం. మాకు కావలసినంత సన్నిహితత్వం వున్నది. కిందటిసారి బెజవాడ "ప్లాటుఫారం" మీద కనిపించినప్పుడాయన, సత్యనారాయణ దురాగతాలగురించి ఉపాఖ్యానాలు చెప్పుకు పోయినాడు. సత్యనారాయణ గుమాస్తా వుద్యోగం చేస్తున్నాట్ట అ పనివాడికి "హాయి"గానే వున్నదట! గుమాస్తా వుద్యోగాన్ని ఏవగించుకో లేకపోవటం, సత్యనారాయణపట్ల రామ్మూర్తి కనిపెట్టిన మొదటితప్పు గావును!

"వాడు గుమాస్తా చేస్తున్నాడని నాకేం యేడుపులేదు. గుమాస్తాగా నిజాయితీగా బతకటానికి వీల్లేదా? కనపడ్డ వాడినల్లా, చెయ్యిజాపి లంచాలు లాగాల్సిన ఖర్మయేం? పైగా వాడా పని చెయ్యటం యేమీ ఏహ్యంగా చూసుకోటం లేదు కూడా. చిన్నప్పుడు మనం అనుకున్న ఆదర్శాలేమిటి? ఇప్పుడు ఆచరిస్తున్న వేమిటి?"

రామ్మూర్తికి చాలా కోపం వచ్చిందని గ్రహించాను. నాకేమీ తోచటంలేదు అవును. రామ్మూర్తి నాకు చెప్పిందాలో తప్పేమీలేదు.

అట్టే ఆలోచించగా, నాకు సత్యనారాయణ చేస్తున్నది ద్రోహమేనని తోచింది. తప్పకుండా మరి! లోకులనొమ్ము రావటానికి అనువైన మార్గాలు వుంటేమాత్రం? ఆలోచన పాలోచనా లేకుండా నింపుకోటమేనా? ఇవాళ తిన్నంతలో యేముంది, రేపు జీర్ణించుకోవద్దూ?

జబ్బుచేసి చస్తాడు వాడు. కాని సత్యనారాయణ మాకు స్నేహపాత్రుడు. అట్లాంటివాడు చస్తూండగా, మేం నోరుమూసుకొని ఊరుకోం. ఎట్లాగైనా వాడిని రొంపిలోంచి లాగాలి.

"ఊహు. లాభంలేదు. వాడు అజ్ఞానంలో కూడు కట్టుకుపోయినాడు. వాడికి తాత్కాలికంగా కోపం తెప్పించయినా సరే, యీ పని మానేట్టు చెయ్యాలి" అన్నాడు రామ్మూర్తి.

"బొత్తిగా మాట వినడా?" అన్నాను.

"చతురోపాయాలు ప్రయోగించాను. నాఅభిప్రాయం మీద వాడికి వీసమెత్తు నమ్మకమూ లేకపోతే—". కాఫీ తాగి నింపాదిగా ఆలోచిస్తే మా రామ్మూర్తికి చక్కటి ఆలోచనతట్టింది.

"వాడి ఆఫీసరుకు పెటిషను పెడదాం. బాగా చివాట్లు వేస్తాడు. ఇక మానెయ్యక మార్గమేమిటి?" అన్నాడు.

"ఈ సంగతి యింతకు ముందే ఆయనకు తెలీదంటావా?" అన్నాను.

"తెలీదనికాదు. తెలిసినా తెలీనట్లే నటిస్తాడు. నటించాలి! జనవాక్యం వ్యతిరేకంగా వున్నదని తెల్సుకున్నాక ఆయన నోరుచేసుకోక మానడు. ఇదంతా లౌకికం లే" అన్నాడు. రామ్మూర్తి.

"ఊఁ, అయితే యివాళే పోస్టు చేస్తాను" అన్నాను. నా వుత్సాహం, రామ్మూర్తికి విజయం సాధించినటే అయింది. చిటికవేసి వెళ్ళిపోయాడు.

సరిగ్గా వారంరోజులు తిరిగేటప్పటికి, నాకు సత్యనారాయణ కార్డుముక్క రాశాడు. దానిలో "నా వుద్యోగం పూడింది" అన్న ముక్కమాత్రమే వుంది. రామ్మూర్తి ఆనాడు తెనాలిలో వుంటాడని తెలిసి వెళ్ళాను. నాకన్న ఎక్కువగానే ఆశ్చర్యపోయాడతను, నోటివెంట మాటేరాలేదు.

"ఇదంతా మనం చేసిందే" అన్నాను. నాకెందుకో, రామ్మూర్తిని నమిలి మింగేద్దామన్నంత కోపం వస్తుంది. ఇతను కనిపించబట్టేగదా, యీ వుపద్రవమంతాను!

"ఏం చేదాం?"

"ఒకడి వుద్యోగం తీసేయించటం, నిమిషాల మీది పని. కాని అలాంటిదొకటి సృష్టిచటం

బ్రహ్మకుకూడా తరంకానిరోజులివి.” అన్నాను. ఆ క్షణమే. సత్యనారాయణకు, రామ్మూర్తి అరవై రూపాయలు మనియార్డరు చేశాడు. మేమిద్దరం కూడా చేయగలిగిందంతే.

ఆ మర్నాడే, సత్యనారాయణనించి కవరు వచ్చింది. ఓపిగ్గా చించి, చదివాను. “నావుద్యోగం పోయింది. ఎందుకు పోయింది అడుగు చెబుతాను. నాకిచ్చేజీతం డెభై రూపాయలు. నా జీవితానికది చాలదు. కనీసం సరిపెట్టుకుందామనుకోటం కూడా సిగ్గుచేటు పని! ఆఫీసరు నా కష్టానికీ, శ్రమకీ తగ్గ ధర కడుతున్నాడాలేదా అన్న ప్రశ్న అటుంచి, నాకోసం రోజూ వొచ్చే ఆసామీల పన్లు తొందరగా చేసి పంపటంవల్ల, నేను డబ్బు సంపాయించగలిగాను. ఈ రోజున యేమీ జీతం లేకుండానే, ఆఫీసులో పూర్తి పని చెయ్యటానికి అనుమతించినా, నాకు పరమ సంతోషమే; యేమంటే నెలసరిని ఇలాంటి డెభైలు మూడుకళ్ళ చూడొచ్చు!

లంచాలు తీసుకోటం న్యాయమా, కాదా అన్న మీమాంస కొద్దీ నా బుర్ర చిన్నప్పుడే పాడుచేసుకున్నాను (ఈ సంగతి నీకూ రామ్మూర్తికీకూడా తెలుసు!) అయితే ఒక నిశ్చితార్థం మాత్రం దొరకలేదు. ఇప్పట్లో నా ప్రసక్తే లేకుండా దాదాపు, ఈ సమస్య కనువిప్పయింది. లంచంకోసం నే నెవడినీ బలవంతం చెయ్యటం లేదు, అథవా చేదామని భావనయినా నా బుర్రలో కలగలేదు. నా ఆఫీసుకు వొస్తుండే ఏ పెద్దమనిషీకూడా తను కోరుకున్న పని యీ జన్మలో అవుతుందని ఆశించడు. అట్లాంటి వాడికి రెండునిమిషాల్లో ప్రయోజనం అగుపిస్తే ఆనందం అర్ణవంకాక మరేమిటి? ఆ ఆనందార్ణవంలో వందలూ వేలూ విరియిజిమ్మినా ఆశ్చర్యం లేదు.

“ఈ పాపిష్టి సొమ్ముతిని, మేడలు కడదామని నా కెప్పుడూలేదు... నావుద్యోగం వూడటానికి కారణం ఎవరో నాకు తెలీదు అయితే, డబ్బు కుమ్మరించిన వాళ్ళెవరూ ఆపని చేసివుండరని నాకు రూఢే, ఎంచేతనంటే వాళ్లాసంగతి యింకా గుర్తుంచుకుంటూ రన్నది నమ్మదగ్గ విషయంకాదు. బతకలేనని కాదు, ఈ గోడంతా. కాని నాలుగు రోజులపాటు బాధలు తప్పవుగదా అని...”

ఉత్తరం చదివిన మా నోళ్లు నొక్కుకు పోయాయి. సత్యనారాయణ, ఆదర్శాల్లో మాకన్నా ఎందులో ఎంత తీసిపోయాడో అర్థం కాక తికమకలు పడ్డాం.


గొంతు
రాచుకొనుట,
శైత్యములు,
ఇన్ఫ్లూ
యెంజాను
శమనము
గలిగించి



అంటువ్యాధులను నిర్మూలించు
పెప్స్ మీకు కావలెను.

రుచిగానుండు పెప్సుబిళ్ళను చప్పరించి దాని ఔషధగుణములు మీ గొంతుకు. ఊపిరి తిత్తులకు యేవిధముగా నుపకరించునో చూడండి. పెప్స అమోఘంగా పనిచేయును. శమనము గూర్చి అంటుక్రిములను సంహరించి వాటి ఆవిరి ఉచ్ఛ్వాసముతో గొంతు రొమ్ము, ఊపిరి తిత్తులలోనికి సరాసరి పోవును. పెప్స బిళ్ళలు మంటను, వాపును, తగ్గించి క్రిములను సంహరించును. ఊపిరి ధారాళముగా ఆడునట్లు చేయును.




PEPS

విషనివారకమగు గొంతు రొమ్ము బిళ్ళలు దగ్గు, జలుబులు, గొంతు రాచుకొనుట, ఇన్ఫ్లూయంజా, రొమ్ము పడిశం యితర రొమ్ము ఊపిరితిత్తుల జబ్బులను నిర్మూలించును.

FPY-8